క్లుప్తంగా

నూకాలమ్మకు విశేష పూజలు

జంగారెడ్డిగూడెం: నూకాలమ్మ అమ్మవారి 60వ ఉగాది వార్షిక జాతర మహోత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసమారాధన నిర్వహిస్తున్నామని, భక్తులు పాల్గొనాలని ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ కోరారు. అన్న సమారాధనకు పలువురు దాతలు విరాళాలు అందించినట్లు చెప్పారు. అప్పసాని నాగేశ్వరావు, జయలక్ష్మి దంపతులు రూ.5,116, డాక్టర్ యలమంచిలి రమాదేవి రూ.5,116, తమ్మా గణేష్ రెడ్డి (లక్కవరం) రూ.5,116, ఇన గడపు వీర రామాంజనేయులు, లక్ష్మీకృష్ణ రూ.2,116, అట్లూరి హర్షవర్ధన్ రూ.3,116, అడపా నాగేశ్వరరావు, స్వరాజ్యలక్ష్మి దంపతులు రూ.2,116 అమ్మవారి వస్త్రాలంకరణకు, పుష్పాలంకరణకు, ప్రసాద వితరణకు విరాళాలు అందించినట్లు చెప్పారు.

వైఎస్సార్ సీపీ ప్రచారం



అయ్యపరాజుగూడెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

లింగపాలెం: వైఎస్సార్ సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి కె సునీల్‌కుమార్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజును గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ ఎస్సీ నాయకులు గురువారం ప్రచారం చేశారు. లింగపాలెం మండలంలోని కలరాయునగూడెం, అయ్యపరాజుగూడెం, ధర్మాజీగూడెం, తోచలకరాయుడుపాలెం గ్రామాల్లోని దళిత వాడలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు బాగుపడాలన్నా, మన పిల్లలను మంచి చదువులు చదివించుకోవాలన్నా వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహనరెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు పి బాబురావు, ఎం.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి

చింతలపూడి: ప్రజలు జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శర్మిష్ఠ అన్నారు. మండలంలోని రాఘవాపురం పీహెచ్‌సీల పరిధిలోని యర్రంపల్లి గ్రామాన్ని ఆమె గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జ్వరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జ్వరంగా ఉందని అనిపించిన వెంటనే గ్రామంలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో రక్త పరీక్షలు చేయించుకుని తదనుగుణంగా వైద్యం చేయించుకోవాలన్నారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ పరిశుభ్రపరచాలని, ఓవర్ హెడ్ ట్యాంకులలో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఎస్‌ఓ డాక్టర్ జగన్‌మోహన్‌రావు, జిల్లా సర్వేవలెన్స్ అధికారి నరేంద్ర కృష్ణ, రాఘవపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ చైతన్య, చింతలపూడి సబ్ యూనిట్ అధికారి ఎస్‌ఏ ప్రసాద్, సీహెచ్‌ఓ దీవెనమ్మ, హెచ్‌వీజీఏఎల్ మరియమ్మ ఎంఎల్‌హెచ్‌పీ, సీహెచ్‌వోలు, ఎంపీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు

బుట్టాయగూడెం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఐటీడీఏ పీఓ, పోలవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యతేజ తెలిపారు. గురువారం ఐటీడీఏ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల నిర్వహణపై చేపట్టిన కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం సరఫరాను అరికట్టేందుకు వెబ్ కాస్టింగ్ జీపీఎస్ సాంకేతికత ద్వారా నిఘా పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సి-విజిల్‌లో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఏపీఓ పీవీఎస్ నాయుడు, 7 మండలాలకు చెందిన తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో కవాతు

పోలవరం రూరల్: పోలవరం పోలింగ్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాల్లో గురువారం కేంద్ర సాయిధ బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన భద్రత కల్పించడంపై భరోసా ఇచ్చారు. ఎస్పీ డి.మేరీప్రశాంతి ఆదేశాల మేరకు పోలవరం డీఎస్పీ ఎన్.సురేష్‌కుమార్‌రెడ్డి, పోలవరం సీఐ జి.మధుబాబు, ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ సిబ్బందితో కలిసి పోలవరం మండలంలో ప్రగఢపల్లి, పోలవరం, పైడిపాక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ కవాతు నిర్వహించారు.

గొల్లపల్లి ఆశయాలను కొనసాగించాలి

జంగారెడ్డిగూడెం: దివంగత ఉపాధ్యాయ ఉద్యమ నేత, సీపీఐ నాయకులు గొల్లపల్లి మల్లికార్జునచారి ఆశయాలను కొనసాగించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్, సీనియర్ బుర్రకథ కళాకారులు సబ్బి కనకారావు అన్నారు. లక్కవరానికి చెందిన గొల్లపల్లి మల్లికార్జునచారి వర్ధంతి సభ జంగారెడ్డిగూడెం సీతామహాలక్ష్మి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం జరిగింది.

గత పాలనకు, జగన్ పాలనకు తేడా గుర్తించాలి

- ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మి
- కృష్ణాపురంలో ఎన్నికల ప్రచారం



టి.నరసాపురం: కృష్ణాపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మి



జంగారెడ్డిగూడెం రూరల్: వేగవరంలో పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు

టి.నరసాపురం: టీడీపీ పాలనకు, జగన్ పాలనకు తేడాను భేరీజు వేసుకుని సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి కోరారు. మండలంలోని టి.నరసాపురం పంచాయతీ పరిధిలోని టి.నరసాపురం, ముత్యాలమ్మపేట, కొరివిగూడెం, గండిగూడెం, మెట్టగూడెం, కృష్ణాపురం, పుట్రేవు, రుద్రకోట రాజుగూడెంలలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వాడవాడలా తీన్‌మార్ డప్పులతో అపూర్వ స్వాగతం లభించింది. పలుచోట్ల మహిళలు, హారతులు ఇచ్చి నీరాజనాలు పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు, కులమత, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత వలంటీర్లకు మరింత మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీసీ నాయకులు గొర్రుముచ్చు గోపాల్ యాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనురాజు, జిల్లా రైతువిభాగం అధ్యక్షుడు వారెడ్డి మధు, ఎంపీపీ దారబోయిన లక్ష్మి వెంకటేశ్వరరావు, దేవరపల్లి ముత్తయ్య, వైస్ ఎంపీపీ బుర్ల దివ్యభారతి, ఎంపీటీసీలు నార్లపాటి వెంకట్రావు, అర్జా బాలయ్య, బండి సుబ్బారావు, నులకాని నరసింహారావు, సర్పంచ్‌లు సునంద, జల్లా మూర్తి, సహకార సంఘాల చైర్మన్‌లు పిన్నమనేని చక్రవర్తి, దాసరి రాంబాబు, రాష్ట్ర పామాయిల్ ఓఈఆర్ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, దాకారపు సూర్యారావు, వేణు, దేవరపల్లి సీతారామ ప్రసాద్, బోళ్ల రంగారావు, కన్నం సర్వేశ్వరరావు, రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను గెలిపించండి

జంగారెడ్డిగూడెం రూరల్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ పాలనను గెలిపించాలని వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు కోరారు. మండలంలోని వేగవరంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు, మహిళలు అడుగడుగునా విజయరాజుకి బ్రహ్మరథం పట్టి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి విజయరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజల వద్దకు వెళ్లి త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోటేపల్లి శ్రీకృష్ణ రాజారావు, మోటేపల్లి ఆంజనేయులు, జనసేన పార్టీ నుంచి కొప్పిశెట్టి సురేష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి విజయరాజు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అందుకోసం ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌కి ఓటు వేసి గెలించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు జెట్టి గురునాథరావు, పార్టీ పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి సోంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, పార్టీ మహిళా నాయకురాలు పొన్నాల అనిత, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నులకానీ వెంకట సూర్యచంద్రరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పంతగాని వెంకన్న, రాఘవరాజు ఆదివిష్ణు, గురజాల పార్థసారథి, ముప్పిడి శ్రీనివాసరావు, నులకానీ వీరాస్వామి నాయుడు, చిట్యాల సూర్యచంద్రరావు, ప్రగడ బాలు, నల్లమిల్లి ఏసుపాదం, జెట్టి దుర్గమ్మ, మారిన ప్రసాద్, లక్కాబత్తుల వెంకట్, గంటికూటి సత్యనారాయణ, కొయ్య లీలాధరరెడ్డి, కనపర్తి రాజేష్, తానిగడప శ్రీరామకృష్ణ, ఓరుగంటి నాగేంద్ర, కంపరం నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగురవేస్తుందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వేముల వెంకట సీతారాంబాబు (డెకనల్ రాంబాబు)అన్నారు. గురువారం పార్టీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు డెకనాల్ రాంబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్



టి.నరసాపురం: ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు, గొర్రుముచ్చు గోపాల్‌యాదవ్, నేతలు



చింతలపూడి: ఈద్‌గాహ్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



జంగారెడ్డిగూడెం: ఈద్‌గాహ్ వద్ద నమాజు చేస్తున్న ముస్లింలు

టి.నరసాపురం: ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలను టి.నరసాపురంలో ముస్లిం సోదరులు మజీద్ ఈ హుదా ప్రార్థనా మందిరంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదు మత ప్రబోధకులు హఫీజ్ సాబ్ ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేకత ఆధ్యాత్మికత, దేశభక్తి, పరమత సహనం, ఐక్యత వంటి విషయాలను వివరించారు. నిరుపేద ఆకలి గుర్తించి వారికి సహాయపడే విధంగా చెల్లించే ఫిత్రా (దానం) ప్రత్యేకతను ముస్లిం సోదరుల బాధ్యతలను ఆయన తమ ప్రవచనంలో గుర్తు చేశారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు, ఖబరస్థాన్ సందర్శించి పెద్దలను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మసీదు సదర్ షేక్ అబ్బాస్, మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, ముస్లిం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దాతృత్వానికి ప్రతీక

చింతలపూడి: మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పండుగ పర్వదినాన్ని చింతలపూడి, రాఘవాపురం, ప్రగడవరం, సీతానగరం గ్రామాల్లో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గత నెల రోజులుగా కఠిన ఉపవాస దీక్షలతో గడిపిన ముస్లింలు బుధవారం ఉపవాస దీక్షలను విరమించారు. స్థానిక ఈద్‌గాహ్‌లో పేష్ యిమామ్ ఎండీ అబ్దుల్ వదూద్ ముస్లిం సోదరులతో సాముహిక ప్రార్థనలు జరిపించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకర్ని ఒకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

జంగారెడ్డిగూడెంలో...

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మసీదుల వద్ద దువా ఆచరించారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బిలాల్ మజీద్ అధ్యక్షుడు షేక్ జిలాని ఆధ్వర్యంలో ఈద్‌గాహ్ వద్ద ఈదుల్ ఫితర్ నమాజు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి విజయసారథి, నాయకులు మేడవరపు విద్యాసాగర్, పార్టీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య, మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, షేక్ అమీర్, పఠాన్ పర్వేజ్, షేక్ రబ్బానీ, షేక్ ఖాదర్ వలీ, షేక్ బాజాని, షేక్ షరీఫ్, ముస్లిం సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో...

కొయ్యలగూడెం: రంజాన్ పండుగను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. కొయ్యలగూడెం జామియా మసీదు, కన్నాపురం, బయ్యన్నగూడెం, దిప్పకాయలపాడు, యర్రంపేట, రాజవరం, వేదాంతపురం, గ్రామాలలోని మసీదుల వద్ద ఉపవాస దీక్షలను విరమించిన ముస్లింలు దువా ఆచరించారు. ఈద్గాలకు ర్యాలీగా తరలి వెళ్లి పూర్వీకులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మసీదుల వద్ద పేదలకు దానధర్మాలు చేశారు. బయ్యనగూడెంలో ఈదుల్ ఫితర్ నమాజ్‌ను ఈద్గానందు ఆచరించారు. కమిటీ అధ్యక్షుడు పఠాన్ మహబూబ్ జానీ షేక్ బాజీ, జమాత్ సభ్యులు సయ్యద్ రసూల్, ఎస్ఎం అలీ, యస్వీ అహ్మద్, సయ్యద్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమలలో...

ద్వారకాతిరుమల: మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముస్లింలతో దొరసానిపాడు, తిమ్మాపురం, దేవినేని వారిగూడెం, తిరుమలంపాలెం, పంగిడిగూడెం, ఐఎస్ రామానుజాపురం గ్రామాల్లోని ఈద్గా స్థలాలు కళకళలాడాయి. ముస్లిం సోదరులు, మహిళలు ఈద్గా స్థలాల్లో వేరువేరుగా నమాజులు చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

లింగపాలెంలో...

లింగపాలెం: మండలంలో రంజాన్ పండుగను ముస్లీంలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈమేరకు ధర్మాజీగూడెం, కలరాయనగూడెం, కొణిజర్ల, లింగపాలెం, కొత్తపల్లి, తిమ్మక్కపాలెం, రంగాపురం తదితర గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ధర్మాజీగూడెం మసీద్ మతగురువు షేక్ తోఫీక్ (ఇమామ్), గౌరవ అధ్యక్షుడు అక్బర్ ఆలీ రంజాన్ గురించి ముస్లింలకు ఉద్బోధించారు. అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజిమామ్ మెహఫిజిల్ ఇస్లాం కమిటీ అధ్యక్షుడు ఎండీ గౌస్‌మోహిద్దీన్, షేక్ సయ్యద్ బాజీ, జమాత అధ్యక్షుడు షేక్ సాధిక్, షేక్ పీరావలి, షేక్ లాల్‌సాహెబ్, షేక్ షరీఫ్, సాధిక్, మస్తాన్, జిలానీ, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

పోలవరం రూరల్: పోలవరంలో ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అహలెసున్నత్ జమాతే ఈదుల్ ఫితర్ నమాజ్‌లు జగన్నాథపేట ఎదురుగా ఉన్న ఈద్‌గాహ్‌లో నిర్వహించారు. మసీదు వద్ద దానధర్మాలు నిర్వహించి, ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ యాసిన్ షరీఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, హిందూ ముస్లిం క్రైస్తవ సోదర భావాన్ని దేశభక్తిని పెంపొందించే విధంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషకరమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. గురువారం ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన తన అనుచరులతో టి.నర్సాపురంలోని మజీద్ ఈ హుదా మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, వారితో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గోరుముచ్చు గోపాల్ యాదవ్, దేవరపల్లి ముత్తయ్య, మోదుగు సునంద, వాసిరెడ్డి మధు, దేవరపల్లి సీతారామయ్య, శ్రీనివాసరాజు, కన్నం సర్వేశ్వరరావు, కటకం మల్లయ్య, కొరివి వెంకటేశ్వర్లు, జి.రవితేజ, సర్నాల రంగబాబు, రంగ, మాదంశెట్టి మల్లయ్య, శ్రీనివాస్, నార్లపాటి వెంకటరావు, చిన్నం ఏసోబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం: బయ్యనగూడెంలో ముస్లింల ప్రార్థనలు



ద్వారకాతిరుమల: తిమ్మాపురంలో ఈద్గా స్థలంలో నమాజులు చేస్తున్న ముస్లింలు



లింగపాలెం: ధర్మాజీగూడెంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



పోలవరం రూరల్: ఈద్‌గాహ్ వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

నేడు అంకన్నగూడెంలో ఎన్నికల ప్రచారం

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఆ పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంకన్నగూడెం సచివాలయ పరిధిలోని దిబ్బగూడెం, రామచంద్రాపురం, రెడ్డిగూడెం, అంకన్నగూడెం, పూచికపాడు, తల్లవరం కాలనీ, రాచన్నగూడెం, తాటిరామన్నగూడెం, గోపాలపురం, లంకాలపల్లి, జిల్లెళ్ళగూడెం గ్రామాల్లో బాలరాజు దంపతులు ప్రచారం నిర్వహిస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొయ్యలగూడెం: జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని కొయ్యలగూడెం, బోడిగూడెం సబ్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రామారావు గురువారం పేర్కొన్నారు. 33 కేవీ ఫీడర్ల పరిధిలోని మరమ్మతులు, అదే విధంగా ట్రీ కటింగ్ కారణాల చేత విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని, వినియోగదారులు గమనించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ నేతల పరామర్శ

లింగపాలెం: ఇటీవల తోచలకరాయుడుపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త లక్కపాం సుందరం గుండెపోటుతో మృతి చెందారు. గురువారం సుందరం కుమారుడు శేషయ్యను వైఎస్సార్ సీపీ నేతలు పరామర్శించారు. సుందరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముళ్లపూడి సుమన్, నాయకులు పి బాబురావు, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

మురళి మృతి పార్టీకి తీరని లోటు

లింగపాలెం: ములగలంపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత ఇనుగంటి మురళి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుమారుడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్‌బాబును గురువారం వైఎస్సార్ సీపీ నేతలు పరామర్శించారు. ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటివరప్రసాద్, రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ తదితరులు పరామర్శించి మురళి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం బొత్తప్పగూడెం సమీపంలో గురువారం స్థానిక పోలీసులు నాటుసారా స్థావరాలపై దాడి చేశారు. ఈ దాడుల్లో వెయ్యి లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని, 2 వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. గ్రామంలో నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఫూలే



జంగారెడ్డిగూడెం రూరల్: వేగవరంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించిన విజయరాజు



జంగారెడ్డిగూడెం: పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి



కొయ్యలగూడెం: జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం రూరల్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే అని, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా పూలే జయంతి

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత జన ఉద్ధరణకు పూలే చేసిన సేవలు అనిర్వచనీయం అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చిటికెన అచ్యుతరామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గెద్దాడ శ్రీనివాసరావు, బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, నవుడు అశోక్, చిప్పాడ వెంకన్న పాల్గొన్నారు

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో...

పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ పంతగాని వెంకన్న, పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కాసర తులసి రెడ్డి, పార్టీ ఏలూరు కార్యవర్గ సభ్యులు గెద్దాడ శ్రీనివాసరావు, కౌన్సిలర్ నేకూరి కిషోర్, సంకు సురేష్, ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ భావన ఋషి, యూత్ అధ్యక్షుడు కాసర బన్నీ రెడ్డి నాయకులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సమాఖ్య ఆధ్వర్యంలో, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కుక్కునూరు: కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే అని అంబేడ్కర్ జ్యోతిరావు పూలే మహాజన సంఘం మండల అధ్యక్షుడు మడిపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి సత్యం, మడిపల్లి వెంకటేశ్వరరావు, జ్యోతిరావు పూలే మహాజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చింతలపూడి: మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆశయాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతిని స్థానిక మేడబడి వద్ద గురువారం ఘనంగా జరిపారు. బీసీ సంఘం నాయకులు ఎన్ లెనిన్‌బాబు, యు.ఉమామహేశ్వరరావు, మదర్ థెరిస్సా ఫౌండేషన్ అధ్యక్షుడు తూము విజయ కుమార్, పార్టీ నాయకులు కొప్పుల నాగేశ్వరరావు, గంధం చంటి, ఎస్ దుర్గారావు, ఎ సుబ్బారావు, జోకల రాము తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కొయ్యలగూడెం: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం గురువారం కొయ్యలగూడెంలో నిర్వహించారు. అశోక్‌నగర్‌లోని పూలే విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల సచివాలయాల కోఆర్డినేటర్ నూకల రాము పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ కన్వీనర్ మారిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అసమానతలను రూపుమాపిన పూలే నేటితరాల రాజకీయ నాయకులకు ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో చిటికెన నాగార్జున, ఏలేటి భాస్కర్, మడుతూరి శ్రీను, ఎస్. శివాజీ గణేష్, చిడిపి రవి, కోడెల్లి అఖిల్, టి.వాసు, ఆకుల విజయ్, పూలపల్లి రవి, రఫీ పాల్గొన్నారు.

టి.నరసాపురం: జ్యోతిరావుపూలే జయంతిని మండలంలోని బొర్రంపాలెంలో గురువారం స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతిరావుపూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో గుండె పాండురంగ, చల్లా వెంకట్రావు, గుండె గణపతి, చల్లా రమేష్, భాను, ఆనందరావు, శ్రీను, గాంధీ, మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.